సాక్షి తిరుపతి

మంగళవారం। 25। జూలై। 2023



నేతన్నకు కేంద్రం సాయం

నూలు ఉత్పత్తులను స్వయంగా విక్రయించుకునే సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు స్ఫూర్తి ప్రోగ్రాం డైరెక్టర్ కుమార్ తెలిపారు. - 8లో



సురక్షతో అందరికీ సంక్షేమం

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులందరికీ సంక్షేమం అందుతుందని పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కే రోజా తెలిపారు. - 8లో

	గరిష్ఠం	కనిష్ఠం
తిరుపతి	28	25
చిత్తూరు	29	24
తిరుమల	23	21
గూడూరు	28	26
నగరి	29	25

న్యూస్‌రీల్

శ్రీవారి దర్శనానికి 18 గంటలు

తిరుమల: తిరుమలలో క్యూ కాంప్లెక్స్‌లో 20 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండాయి. ఆదివారం అర్ధరాత్రి వరకు 87,792 మంది స్వామివారిని దర్శించుకోగా, 29,656 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి హుండీ కానుకలు రూ.4.20 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టికెట్లు లేని భక్తులకు 18 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

లక్ష్యాన్ని సాధిస్తాం

తిరుపతి అర్బన్: గృహనిర్మాణ పథకంలో భాగంగా జగనన్న లేఅవుట్లలో జూలై 31వ తేదీకి లక్ష్యాన్ని సాధిస్తామని పీడీ వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ, ఈ నెలాఖరుకు 21,615 నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు చేయించనున్నట్లు వివరించారు. అయితే ఇప్పటికే 18,475 నిర్మాణాలు గృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. మిగిలిన 3,140 నిర్మాణాలు ఆగస్టు 15వ తేదీ లోపు పూర్తి చేయనున్నట్లు చెప్పారు. అనంతరం జిల్లాలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశాలు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.

ప్రకృతిని పరిరక్షించుకుందాం



మాట్లాడుతున్న చిన్నతంబు భావన

తిరుపతి కల్చరల్: ప్రకృతిని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని మిస్ ఇండియా ఐకానిక్ దివా విజేత చిన్నతంబు భావన తెలిపారు. ఆమె సోమవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ, ఈ సమాజానికి తన వంతు మేలు చేయాలనే సంకల్పంతో మిత్ర ఫౌండేషన్‌ను స్థాపించినట్లు వివరించారు. ఈ ఫౌండేషన్ ద్వారా వాయు కాలుష్య నివారణ, ప్లాస్టిక్ నిషేధం, నీటి కాలుష్య నివారణ, మొక్కల పెంపకంపై ప్రజల్లో చైతన్యం తీసుకురానున్నట్లు తెలిపారు. చిన్న చిన్న సమస్యలతో మానసిక రుగ్మతలకులోనవుతున్న యువతలో ఆత్మస్థైర్యం పెంపొందించే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రకృతి పరిరక్షణే ధ్యేయంగా సెప్టెంబర్ 12వ తేదీన శిల్పారామంలో సంప్రదాయ(ట్రెడీషనల్) ఫ్యాషన్ షోను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మిత్ర ఫౌండేషన్ ప్రతినిధులు డి.మల్లిక, వై.సింధూరి, ఆర్.బాలాజీ, సి.గోపికృష్ణ, పి.ప్రసాదరావు, పి.మోహన్‌రెడ్డి, బి.దామోదరరెడ్డి, రాహుల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తప్పుల్లేని జాబితా తయారు చేయండి



ఓటర్ల జాబితా పరిశీలిస్తున్న కలెక్టర్

తిరుపతి అర్బన్: ఎలాంటి తప్పుల్లేని ఓటర్ల జాబితా తయారు చేయాలని కలెక్టర్ వెంకటరమణారెడ్డి అధికారులను ఆదేశించారు. ఆయన కలెక్టరేట్‌లో సోమవారం ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ -2024 పక్కాగా ఉండాలని తెలిపారు. ఇంటింటి సర్వే మేరకు జాబితాలోని మార్పులు చేర్పులు 100 శాతం కచ్చితంగా నిర్వహించాలన్నారు. చివరిగా తప్పులకు తావులేకుండా ఓటర్ల జాబితా రూపొందించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నియోజకవర్గ కేంద్రంలో పోలింగ్ స్టేషన్ల వివరాలను తెలపాలని పేర్కొన్నారు. ఈ సమీక్షలో ఈఆర్వోలు కిరణ్ కుమార్ (గూడూరు), కోదండరామిరెడ్డి(వెంకటగిరి), కనక నరసారెడ్డి (చంద్రగిరి), హరిత(తిరుపతి), రామారావు (శ్రీకాళహస్తి), శ్రీనివాసులు(సత్యవేడు), చంద్రమౌళి (స్మార్ట్ సిటీ జీయం), ఏఈ ఆర్వోలు, ఎన్నికల డీటీలు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచేలా పాలన

"పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి..అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలి..సమాజంలో అసమానతలను రూపుమాపాలి.. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించాలి.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి.. ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలను తీసుకురావాలి.. అన్నదాతలు ఆనందంగా జీవనం సాగించాలి.. మహిళా సాధికారతకు పెద్దపీట వేయాలి.. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలి".. ఇదే లక్ష్యంతో చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడించారు.



కంగుంది సభలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వేదికపై జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీలు భరత్, సిపాయి సుబ్రమణ్యం

- పేదల అభ్యున్నతే లక్ష్యంగా నవరత్నాలు
- అర్హతే ప్రామాణికంగా పథకాలు
- ప్రతిపక్ష నేత నియోజకవర్గంలోనూ అభివృద్ధి..సంక్షేమం
- వెన్నుపోటుకు కేరాఫ్ చంద్రబాబు
- విలువలు లేని రాజకీయాలే ఆయన నైజం
- కుప్పం పల్లెబాటలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

కుప్పం/కుప్పంరూరల్ : శ్రీకృష్ణదేవరాయలు, వైఎస్సార్ తరహాలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చరిత్రలో నిలిచిపోతుందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కొనియాడారు. సోమవారం కుప్పం మండలంలో నిర్వహించిన పల్లెబాటలో భాగంగా ఆయన పలు సభల్లో ప్రసంగించారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్య శ్రీ, జలయజ్ఞం తదితర పథకాలతో ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారన్నారు. ఇప్పుడు ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో నాలుగు అడుగులు ముందుకు వేసి అమ్మఒడి, ఆసరా, విద్యాదీవెన, వసతి దీవెన, గోరుముద్ద, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ చరిత్ర సృష్టిస్తున్నారని తెలిపారు. ఆరోగ్య శ్రీ పథకంలో 2,300 వ్యాధులను చేర్చడాన్ని పేదలు మరిచిపోలేరని చెప్పారు. ఆస్పత్రుల నుంచి వచ్చి తర్వాత విశ్రాంతి తీసుకునే సమయానికి కూడా డబ్బులు ఇచ్చి పంపుతున్న మనసున్న నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. నాడు–నేడుతో కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వెల్లడించారు. ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టి పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. 14 వేల పోస్టులను భర్తీ చేసి వైద్యరంగాన్ని బలోపేతం చేశారని వివరించారు. అధికారంలోకి వచ్చి తొలి ఏడాదే 4.5 లక్షల ఉద్యోగాలు ఇచ్చి యువతను ఆదుకున్నారన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోను సంక్షేమ పథకాలను క్రమం తప్పకుండా అమలు చేశారని తెలిపారు . సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా అవినీతికి తావు లేకుండా సంక్షేమ ఫలాలను లబ్ధిదారులకు నేరుగా అందిస్తున్నారని వెల్లడించారు. ప్రజాసేవే పరమావధిగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరో పర్యాయం ఓటు వేసి రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు.

భరత్‌కు అవకాశమివ్వండి

కుప్పం ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ఎమ్మెల్సీ భరత్‌కు ఒక్క అవకాశమివ్వాలని మంత్రి పెద్దిరెడ్డి కోరారు. ఆయన గెలిస్తే కచ్చితంగా మంత్రి అవుతారని, కుప్పం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని వివరించారు. అలాగే ఎంపీ రెడ్డెప్పను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు.

చంద్రబాబు వెన్నుపోటుదారు

చంద్రబాబు అధికారం కోసం సొంత మామ ఎన్టీఆర్‌కే వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. 35 ఏళ్లుగా కుప్పం జనంతో ఓట్లు వేయించుకుంటూ వారిని మోసం చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబుకు చెప్పుకోవడానికి ఒక్క పథకం, ప్రాజెక్టు లేదని స్పష్టం చేశారు. వైఎస్సార్ హయాంలో పాలారు ప్రాజెక్టుకు శ్రీకారం చుడితే తమిళనాడు ప్రభుత్వంతో చేతులు కలిపి సుప్రీం కోర్టులో కేసు అడ్డుకున్న దుర్మార్గుడు చంద్రబాబని మండిపడ్డారు. ఎన్నికల ముందు హామీలు గుప్పించడం, తర్వాత వాటిని తుంగలో తొక్కడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యని తెలిపారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసినా కుప్పం ప్రజలకు ఏమీ చేయలేకపోయారని విమర్శించారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీలు భరత్, సిపాయి సుబ్రమణ్యం, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, వన్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్‌పర్సన్ వనిత, ఎంపీపీ అశ్విని, జెడ్పీటీసీ సభ్యుడు ఏడీఎస్ శరవణ, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, రెస్కో చైర్మన్ సెంథిల్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు కృష్ణమూర్తి, శ్రీనివాసులు, నందకుమార్, కుప్పం నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు మొగసాల రెడ్డెప్ప పాల్గొన్నారు.



మంత్రికి గజమాలతో స్వాగతం పలుకుతున్న నేతలు



సభకు హాజరైన జనం

ప్రాంతీయ సమన్వయకర్తగా విజయసాయిరెడ్డి



సాక్షి, అమరావతి: పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి (సర్వేపల్లి, వెంకటగిరి, సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గాలు) జిల్లాల వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్తగా ఆ పార్టీ రాష్ట్ర కో–ఆర్డినేటర్, అనుబంధ విభాగాల ఇన్‌చార్జ్, పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయిరెడ్డిని నియమించారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రాంతీయ సమన్వయకర్తగా విజయసాయిరెడ్డిని నియమించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం సోమవారం తెలిపింది.

వారంలో గురుకుల సీట్లు భర్తీ

తిరుపతి అర్బన్: గురుకుల పరిధిలోని పాఠశాల, కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లు వారం రోజుల్లో భర్తీ చేస్తామని డీసీవో(జిల్లా కో–ఆపరేటివ్ అధికారి) భారతి పేర్కొన్నారు. ఆమె సోమవారం మాట్లాడుతూ జిల్లాలో 5వ తరగతిలో ప్రవేశాలు పొందే 10 గురుకుల పాఠశాలలున్నాయని చెప్పారు. పుత్తూరులో 11 సీట్లు, కుప్పంలో 10 సీట్లు ఉన్నాయని చెప్పారు. జూలై 31వ తేదీకి 100శాతం పూర్తిచేస్తామని వెల్లడించారు. మరోవైపు జిల్లాలో 10 ఇంటర్మీడియట్ గురుకుల కళాశాలలున్నాయని చెప్పారు. కుప్పంలో మాత్రమే 15 సీట్లు ఖాళీగా ఉన్నాయని వాటిని జూలై 31వ తేదీకి పూర్తి చేస్తామని ఆమె వివరించారు.

డిగ్రీ పరీక్షలు వాయిదా

తిరుపతి సిటీ: ఎస్వీయూ పరిధిలో మంగళవారం నిర్వహించనున్న డిగ్రీ 2వ, 4వ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థి సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పరీక్షలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. వాయిదా వేసిన పరీక్షలను వచ్చేనెల 8వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని విద్యార్థులకు మెయిల్ ద్వారా తెలియజేసినట్లు చెప్పారు.

కొత్త రైస్ కార్డులొస్తున్నాయ్!

- జిల్లాకు 7361 కార్డులు మంజూరు
- ఇప్పటికే ఉన్నవి 5,91,951 కార్డులు

తిరుపతి అర్బన్: అర్హులైన పేదలందరికీ న్యాయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా జిల్లాకు 7,361 కొత్త రైస్ కార్డులు మంజూరు చేసింది. అయితే వాటిలో డబుల్ ఎంట్రీతోపాటు ఏమైనా తప్పులు ఉన్నాయా అనే అంశాలపై అధికారులు సర్వే చేస్తున్నారు. రెండు మూడు రోజుల్లో సర్వేను పూర్తి చేయన్నారు. అనంతరం సచివాలయ పరిధిలోనే కొత్త కార్డులను ముద్రించి అర్హులైన వారికి పంపిణీ చేయడానికి జోరుగా కసరత్తు చేస్తున్నారు. రైస్ కార్డు అనేది కేవలం బియ్యం, పప్పులు, నూనె, రాగులు, గోధుమపిండి తదితర వస్తువులను తీసుకోవడానికే కాకుండా ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలు పొందడానికి ఎంతో ఉపయోగపడుతుంది. దీంతో అర్హులందరికీ రైస్ కార్డు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కలెక్టరేట్, సచివాలయంతోపాటు జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష తదితర కార్యక్రమాల్లో అందిన అర్జీలను పరిశీలించి అర్హులైన వారికి రైస్ కార్డులు అందిస్తోంది. ప్రభుత్వం ఏటా రెండు సార్లు జూన్, డిసెంబర్ మాసాల్లో కొత్తకార్డులను పంపిణీ చేస్తోంది.



కొత్త రేషన్ కార్డులు

పౌరసరఫరాల జిల్లా సమాచారం	
రేషన్ దుకాణాల సంఖ్య	1457
పాత కార్డుల సంఖ్య	5,91,951
ఇంటి సభ్యుల సంఖ్య	17,00,513
ప్రతి నెల బియ్యం	1700.513 మెట్రిక్ టన్నులు
చక్కెర	315.624 మెట్రిక్ టన్నులు
నూనె	591.951 మెట్రిక్ టన్నులు
రాగిపిండి	1775.853 మెట్రిక్ టన్నులు
గోధుమపిండి	139.479 మెట్రిక్ టన్నులు
ఎండీయూ వాహనాల సంఖ్య	360
కొత్త రేషన్ కార్డులు	7361

మండలాల వారీగా

బాలాయపల్లి	135	కేవీబీపురం	117	పుత్తూరు	176	తిరుపతి అర్బన్	892
బుచ్చినాయుడుకండ్రిగ	114	కోట	149	రామచంద్రాపురం	180	వడమాలపేట	126
చంద్రగిరి	188	నాగలాపురం	127	రేణిగుంట	266	వాకాడు	128
చిల్లకూరు	209	నాయుడుపేట	283	సత్యవేడు	197	వరదయ్యపాళెం	235
చిన్నగొట్టిగల్లు	92	నారాయణవనం	186	శ్రీకాళహస్తి	458	వెంకటగిరి	237
చిట్టమూరు	149	ఓజిలి	157	సూళ్లూరుపేట	252	ఏర్పేడు	255
దక్కిలి	150	పాకాల	198	తడ	226	ఎర్రావారిపాళెం	104
దొరవారిసత్రం	188	పెళ్లకూరు	119	తొట్టంబేడు	143	మొత్తం కొత్త రైస్ కార్డులు	
గూడూరు	381	పిచ్చాటూరు	125	తిరుపతి రూరల్	419	7361	

బయోమెట్రిక్ వేసిన వెంటనే..



"సచివాలయాల్లో కార్డులు ముద్రణ పూర్తి అయిన వెంటనే అందజేస్తాం. బయోమెట్రిక్ తీసుకున్న వెంటనే కార్డు యాక్టివేట్ అవుతుంది. అప్పటి నుంచి రేషన్ తీసుకోవడానికి అర్హులుగా పరిగణిస్తాం. ప్రభుత్వం కిలో బియ్యాన్ని రూ.40కి కొనుగోలు చేసి, ప్రజలకు ఉచితంగా అందిస్తుంది. ఇంత ఖరీదైన బియ్యాన్ని వృథా చేయవద్దని కార్డుదారులకు విజ్ఞప్తి చేస్తున్నాం. –రాజా రఘువీర్, జిల్లా పౌరసరఫరాల అధికారి

సకాలంలో రేషన్ పంపిణీ



పౌరసరఫరాల గోదాముల నుంచి సకాలంలో చౌకదుకాణాలకు బియ్యంతోపాటు అన్ని సరుకులు పంపిణీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం. రేషన్ డీలర్లు సకాలంలో డీడీలు చెల్లించాల్సి ఉంది. ఆ మేరకు గోదాముల డీటీలకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలిచ్చాం. తూకాల విషయంలోను తక్కువ రాకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించాం. –వై.సుమతి, డీఎం, పౌరసరఫరాల శాఖ

ప్రతి అర్జీకి ప్రాధాన్యత ఇవ్వండి

తిరుపతి అర్బన్: కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న స్పందనకు వచ్చే ప్రతి అర్జీకి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. ఆయన సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 166 అర్జీల్లో 125 రెవెన్యూ సమస్యలకు సంబంధించినవేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్‌తోపాటు డీఆర్వో కోదండరామిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

స్పందనకు వచ్చిన అర్జీలు

రెవెన్యూ శాఖకు– 125, మండల పరిషత్ – 2, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్– 2, పోలీస్ శాఖ –4, జిల్లా పౌరసరఫరాల శాఖ –1, నీటిపారుదల శాఖ –5, మునిసిపల్ కమిషనర్ –4, విద్యుత్ శాఖ –3, హౌసింగ్ –4, జిల్లా విద్యాశాఖ అధికారి –3, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ –1, డీఆర్‌డీఏ–4, డ్వామా – 2, జిల్లా పశుసంవర్ధక శాఖ –4, ఏపీఎస్ఆర్టీసీ – 1, ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ సొసైటీ – 1, మొత్తంగా 166 వినతులను అధికారులు అందుకున్నారు.

స్పందనకు 96 ఫిర్యాదులు



ఫిర్యాదు స్వీకరిస్తున్న ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి

తిరుపతి క్రైం: జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి 96 ఫిర్యాదులు అందినట్లు ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి ఫిర్యాదుదారులు నేరుగా హాజరై ఎస్పీని కలిసి వారి సమస్యలను విన్నవించారు. వారి ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసి, ఎలాంటి పరిష్కారమార్గం చూపాలని ఆదేశించారు.

26 నుంచి బీటెక్ 'ఇంటిగ్రేటెడ్'లో అడ్మిషన్లు

తిరుపతి సిటీ: పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, బ్లెకింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(బీటీహెచ్) స్వీడన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీటెక్ ఇంటిగ్రేటెడ్ కోర్సులో ఈ నెల 26 నుంచి అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ (సీఎస్ఈ) కోర్సుతోపాటు బీఎస్(బ్యాచిలర్ ఆఫ్ సైన్స్) డిగ్రీ కోర్సులోనూ అడ్మిషన్లు ఉంటాయని తెలిపారు. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు మాత్రమే మహిళా విశ్వవిద్యాలయంలోని సావేరి అతిథి గృహానికి బుధవారం ఉదయం 10 గంటలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఒరిజినల్ మార్కుల జాబితా, టీసీలతోపాటు ఎంసెట్, జేఈఈ ర్యాంక్ కార్డులను తప్పని సరిగా తీసుకురావాలని కోరారు.

ఆధ్యాత్మిక క్షేత్రంలో రహదారుల విప్లవం

- టీటీడీతో కలిసి మరిన్ని రోడ్ల నిర్మాణం
- తిరుపతిలో అభివృద్ధి పరుగులు
- ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి



ఎస్వీ యూనివర్సిటీ మాస్టర్ రోడ్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూమన, మేయర్ శిరీష, కమిషనర్ హరిత, ఎస్వీయూ వీసీ రాజారెడ్డి తదితరులు

తిరుపతి తుడా: ఆధ్యాత్మిక క్షేత్రంలో రహదారుల విప్లవం మొదలైందని ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. టీటీడీ, మున్సిపల్ కార్పొరేషన్, ఎస్వీ యూనివర్సిటీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి నూతనంగా రోడ్లు నిర్మించనున్న ప్రాంతాల్లో సోమవారం పర్యటించారు. మాస్టర్ ప్లాన్ కాపీ చేత పట్టి అధికారులను ఆయన పరుగులు పెట్టించారు. ఉదయం 9.45 గంటలకు ప్రారంభమైన ఎమ్మెల్యే పర్యటన మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగింది. ముందుగా ఇస్కాన్ రోడ్డు నుంచి చెన్నారెడ్డి కాలనీ మెయిన్ రోడ్డును కలిపేలా రూపొందించిన ప్రణాళికను మేయర్ శిరీష, కమిషనర్ హరిత, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. చెన్నారెడ్డి కాలనీ శ్మశాన వాటిక మీదుగా రోడ్డు వేయనున్న ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వృక్షాలను తొలగించకుండా రోడ్డు నిర్మించేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అక్కడి నుంచి ఎస్వీ యూనివర్సిటీ రోడ్డు జూపార్క్ రోడ్డును కలుపుతూ ఎస్వీ యూనివర్సిటీ మీదుగా మూడు మాస్టర్ ప్లాన్ రోడ్లను చేపట్టనున్న నేపథ్యంలో వీసీ ప్రొఫెసర్ రాజారెడ్డి, రిజిస్ట్రార్, ఇతర ఇంజినీర్లతో కలిసి పరిశీలించారు. వెస్ట్ రైల్వే స్టేషన్ ఎదురుగా ఫస్ట్ గేట్, శ్రీనివాస ఆడిటోరియానికి తూర్పు వైపు, ఇంజనీరింగ్ కాలేజీ గేటు తరువాత వచ్చే క్వార్టర్స్ పక్కన అభివృద్ధి చేయనున్న మొత్తం మూడు మాస్టర్ ప్లాన్ రోడ్లను క్షేత్రస్థాయిలో కాలినడకన వెళ్లి పరిశీలించారు. అక్కడి నుంచి శ్రీనివాస సేతు నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఇప్పటివరకు 17 రహదారులు పూర్తి

ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ తిరుపతి నగరానికి ఇప్పటివరకు సరైన కనెక్టివిటీ లేకపోవడం బాధాకరమన్నారు. ఆ లోటును అధిగమించి, విస్తృతంగా రోడ్లను అనుసంధానం చేయడం ద్వారా తిరుపతిని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి నగరంలో టీటీడీతో కలిసి మరిన్ని రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. నగర ప్రజల భవిష్యత్తు కోసం నిర్మించే రహదారులకు టీటీడీ సంపూర్ణ సహకారం అందించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఇప్పటికే 17 మాస్టర్ ప్లాన్ రోడ్లు చేపట్టినట్లు గుర్తుచేశారు. నగర బృహత్ ప్రణాళికలో భాగంగా 50 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. తిరుపతి పవిత్రతను పరిరక్షిస్తూ, శ్రీవారి తొలి సేవకుల పేర్లను రహదారులకు నామకరణం చేస్తున్నామని చెప్పారు. ఆగస్టు తొలి వారంలో శ్రీనివాస సేతు ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తవుతుందని, ఆ వెంటనే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకటరామిరెడ్డి, డీసీపీ శ్రీనివాసులరెడ్డి, ఏసీపీ బాలసుబ్రమణ్యం, స్థానిక కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, పునీత, కో ఆప్షన్ సభ్యులు ఇమామ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు విద్య.. పవన్‌కు ఇష్టం లేదా?

- ట్యాబ్‌లపై ఆరోపించడం సిగ్గుచేటు
- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం : పేద విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించడం జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు ఇష్టంలేనట్లుందని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి 7వ డివిజన్‌లో సోమవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని గుర్తుచేశారు. అందులో భాగంగానే నాడు–నేడు పేరుతో ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారని స్పష్టం చేశారు. విద్యాకానుక ద్వారా యూనిఫాం, బూట్లు, పుస్తకాలు, బ్యాగులు వంటి వాటిని ఉచితంగా విద్యార్థులకు అందించి ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. దాంతో పాటు లక్షలాది మంది పేద విద్యార్థులకు 8వ తరగతిలో బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌ల ఉచితంగా అందించారని చెప్పారు. అయితే ఆ ట్యాబ్‌ల వెనుక కుట్ర దాగి ఉందన్న పవన్‌కల్యాణ్ వాఖ్యలపై మండిపడ్డారు. పేద విద్యార్థులు బాగా చదువుకుంటే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, వారి తల్లిదండ్రులు వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేసేస్తారన్న అక్కసుతో పవన్ అలాంటి ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఇదివరకు ప్రజాసేవకులైన వలంటీర్లపై నోటికి వచ్చినట్లు మాట్లాడి, అభాసుపాలైన


మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి


ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన జనసేన నాయకులు

విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వంపై ఏదో ఒకరకంగా బురదచల్లి చంద్రబాబును అధికారంలోకి తీసుకువచ్చేందుకు చేస్తున్న కుయుక్తులు ఫలించవన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ప్రజల్లో విశేషాదరణ ఉందని, ఆయన ప్రజల గుండెల్లో కొలువై ఉన్నారని ఎమ్మెల్యే చెప్పారు.

వైఎస్సార్‌సీపీలోకి జనసేన నాయకులు

దేశమే మెచ్చేలా, చరిత్రలో నిలిచిపోయేలా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలిపారు. తిరుపతి 35వ వార్డు పరిధిలోని పార్టీ కార్యాలయం వద్ద సోమవారం ఆ డివిజన్ అధ్యక్షులు దినేష్‌రాయల్ ఆధ్వర్యంలో జనసేనపార్టీ నాయకుడు సివి.హరి, మణికంఠతోపాటు మరో 50మంది ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, పార్టీ నగర అధ్యక్షులు పాలగిరి ప్రతాప్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

పవన్ తీరు నచ్చనందుకే..

ప్రజలకు పవన్‌కల్యాణ్ ఏమి చేస్తాడో చెప్పకుండా, రాష్ట్రానికి మేలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని విమర్శించడం, ప్రజాసేవకులైన వలంటీర్ల క్యారెక్టర్‌పై వ్యాఖ్యలు చేయడం తనకు నచ్చలేదని జనసేన నాయకుడు సివి.హరి తెలిపారు. ఇక ఆ పార్టీలో ఉంటే తమకు వ్యక్తిగతంగా ఉన్న పరువుపోతుందని గ్రహించి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరినట్లు ఆయన స్పష్టం చేశారు. జగనన్న లాంటి నాయకుడు అధికారంలో ఉంటే లక్షలాది మంది పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్పొరేటర్ వరికుంట్ల నారాయణ, పార్టీ నాయకులు మార్కెట్ మునిరామిరెడ్డి, చందురాయల్, రాఘవులునాయుడు, శివరాయల్, ఎస్‌కె.నాయుడు, కిషోర్‌రెడ్డి, మునిలక్ష్మి, శంకర్‌రాయల్, దామోదర్, సాయిఅరుణ్, నిర్మల, మునిమోహన్, ఎస్‌కె.మస్తాన్, బాబ్జీ, వంశీ, శరత్, ముని తదితరులు పాల్గొన్నారు.

'సురక్ష'తో అందరికీ సంక్షేమం


సర్టిఫికెట్లు అందుకున్న లబ్ధిదారులతో మంత్రి రోజా

విజయపురం (నగరి): జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు మంత్రి ఆర్‌కే రోజా తెలిపారు. సోమవారం పన్నూరు సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్షలో ఆమె పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా మహిళలు చిరునవ్వుతో కనిపిస్తూ సంతోషంగా ఉన్నారన్నారు. ఇల్లాలు బాగుంటే ఇల్లు, ఊరు, రాష్ట్రం బావుంటాయని వెల్లడించారు. అందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి విషయంలోనూ మహిళలకు పెద్దపీట వేశారన్నారు. 14 ఏళ్ల అవినీతి పరిపాలన అందించిన చంద్రబాబుకు జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు కనిపించడంలేదన్నారు. నవరత్నాల పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని వివరించారు. అనంతరం పన్నూరులో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి రోజా ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు వ్యవసాయం దండగ అని ఎద్దేవా చేసిన నాయకులు కూడా ఇప్పుడు రైతేరాజు అంటున్నారంటే జగనన్న పాలనే కారణమని తెలిపారు. ఒక్క పన్నూరు పంచాయతీలోనే ఈ నాలుగేళ్లలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సుమారు రూ.22 కోట్లు వెచ్చించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీపీ జమున, వైస్ ఎంపీపీ బాలాజీ, తహసీల్దార్ వెంకట్రాయులు, ఎంపీడీఓ ప్రసాద్, ఆర్‌బీకే అధ్యక్షుడు గుణశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు రేవతి, ఆర్బీకే కాంట్రాక్టర్ మనోహర్‌రెడ్డి, సర్పంచ్ సునంద, ఎంపీటీసీ సభ్యులు గోవిందమ్మ, రాజగోపాల్, పన్నూరు సర్పంచ్ కుమార్, శివరాజు, భాస్కర్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, ఆశీర్వాదం, వెంకటేశులు, శేఖర్ పాల్గొన్నారు.

27న ఫుట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

తిరుపతి ఎడ్యుకేషన్ : సబ్ జూనియర్స్ బాలబాలికలు (13ఏళ్లలోపు) తిరుపతి జిల్లా జట్లను ఈ నెల 27వ తేదీ తిరుపతిలోని ఎస్జీఎస్ఎం నగరపాలక పాఠశాల క్రీడా మైదానంలో ఎంపిక చేయనున్నారు. ఆ మేరకు జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.సుధాకర్, ఏ.రెడ్డెప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరచిన వారిని జిల్లా జట్లకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన జట్లు జోనల్ స్థాయిలో జరిగే ఫుట్ బాల్ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఆధార్‌కార్డు, బర్త్ సర్టిఫికెట్లతో హాజరవ్వాలని సూచించారు. పూర్తి వివరాలకు 99639 98853, 99660 54692ను సంప్రదించాలని వారు కోరారు.

నేడు ప్రైవేటు విద్యాసంస్థల బంద్

తిరుపతి సిటీ: కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు విద్యా హక్కు చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు ఏఐఎస్ఎఫ్, పీఆర్ఎస్ఎఫ్, టీఎన్ఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎస్వీయూ ప్రధాన ద్వారం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విలీనాన్ని తక్షణమే విరమించుకుని, ఏకోపాధ్యాయ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బండి చలపతి, పీఆర్ఎస్ఎఫ్ నాయకులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేత కార్మికులకు కేంద్రం సాయం


మీడియాతో మాట్లాడుతున్న అధికారులు

నారాయణవనం: స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా ఆధునిక పరిజ్ఞానంతో తయారు చేసిన నూలు ఉత్పత్తులను స్వయంగా విక్రయించుకునే సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోందని స్ఫూర్తి ప్రోగ్రాం డైరెక్టర్ ఎస్ఎల్ఎన్ కుమార్ అన్నారు. నారాయణవనం క్లస్టర్‌లో ఇదివరకే నమోదు చేసుకున్న వెయ్యిమంది నేత కార్మికుల వ్యక్తిగత పత్రాలను ఆయన సోమవారం పరిశీలించారు. వినాయకస్వామి కల్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో కుమార్ మాట్లాడుతూ మండలంలోని నారాయణవనం, పాలమంగళం, పుత్తూరు మండలం గొల్లపల్లిలో హ్యాండ్లూమ్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో క్లస్టర్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.5 కోట్లను మంజూరు చేస్తుందన్నారు. వస్త్రాల తయారీకి, రంగుల అద్దకానికి అవసరమైన యంత్రాలను సమకూర్చి, తయారైన వస్త్రాల మార్కెటింగ్‌కు రాష్ట్రవ్యాప్తంగా స్టాళ్లను ఏర్పాటు చేయించి ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు.

20 క్లస్టర్ల ఏర్పాటు

సెర్ప్ అడిషనల్ డైరెక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 20 క్లస్టర్లను కేంద్ర ప్రభుత్వ సహకారంతో క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలో చేనేత, శ్రీకాళహస్తిలో కలంకారి, పాపానాయుడుపేటలో పూసల తయారీ క్లస్టర్ల ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. నారాయణవనంలో ఒక ఎకరా స్థలాన్ని రెవెన్యూ శాఖ ఇప్పటికే కేటాయించిందని తెలిపారు. ఒక క్లస్టర్‌కు కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులను సమకూరిస్తే, సభ్యులు 10 శాతాన్ని భరించి, నైపుణ్యాన్ని మెరుగుపరచుకుంటూ చేనేత ఉత్పత్తులను తయారు చేసుకునే సౌలభ్యం ఉంటుందన్నారు. మాజీ ఎంపీపీ సుదర్శనరెడ్డి మాట్లాడుతూ మరమగ్గ కార్మికులకు తమిళనాడు తరహాలో 300 యూనిట్ల విద్యుత్ రాయితీ ఇవ్వాలని సూచించారు. నేత కార్మిక సంఘం నాయకుడు గురుస్వామి మాట్లాడుతూ ప్రతి చేనేత కార్మికునికి నెలకు కనీసం వంద యూనిట్ల విద్యుత్ సబ్సిడీ ఇస్తే ఎంతో మేలు చేసిన వారవుతారని అన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నమోదు చేసుకున్న నేత కార్మికుల వ్యక్తిగత పత్రాలను వైఎస్సార్ క్రాంతి పథం ఏపీడీ ప్రభావతి నేతృత్వంలో ఏపీఎం మమత, సీసీలు నాగేంద్ర, రాజేశ్వరి, సురేష్, అకౌంటెంట్ మల్లిక తదితరులు పరిశీలించారు. ఎంపీపీ దివాకర్‌రెడ్డి, డీఆర్‌డీఏ లైవ్‌లీ హుడ్ అధికారి ఆదినారాయణ, ఎంపీడీవో గుణశేఖర్, వైస్ ఎంపీపీ శివశంకర్, చిన్నదొరై, సుబ్రమణ్యం, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

ఏడోమైలు వద్ద దుకాణాల ఏర్పాటుపై ఉద్రిక్తత

తిరుమల: అలిపిరి కాలినడక మార్గంలోని శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద సోమవారం ఉద్రిక్తత నెలకొంది. తిరుమల–అలిపిరి నడకమార్గంలోని ఏడవమైలు వద్ద అటవీ అధికారులు అక్రమంగా దుకాణాలను కేటాయిస్తున్నారని దుకాణదారులు ఆందోళనకు దిగారు. దీంతో అక్కడకు చేరుకున్న టీటీడీ రెవెన్యూ అధికారులు, ఈవో ఆదేశాల మేరకు దుకాణాలు నిర్వహించాలని అటవీ అధికారులకు సూచించారు. అయితే నడక మార్గం టీటీడీ పరిధిలో లేదని ఇది అటవీశాఖకు సంబంధించిన స్థలమని టీటీడీ అధికారులను నిలదీశారు. దీంతో టీటీడీ రెవెన్యూ అధికారులు, అటవీ శాఖ అధికారు వాగ్వివాదానికి దిగడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దుకాణదారులు మాట్లాడుతూ, తాము పాతికేళ్ల నుంచి ఇక్కడే వ్యాపారం చేస్తున్నామన్నారు. ఇప్పుడు అటవీ శాఖ అధికారులు వచ్చి, నిబంధనలకు విరుద్ధమంటూ దుకాణాలను తొలగించాలనడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.

సాంకేతిక పరీక్ష విజయవంతం


పరిశీలిస్తున్న జస్టిస్ నాగార్జునరెడ్డి

శ్రీకాళహస్తి: పట్టణంలోని నాలుగుమాడవీధుల్లో ఏర్పాటుచేసిన భూగర్భ విద్యుత్ కేబుళ్ల సాంకేతిక పరీక్ష విజయవంతం అయింది. ఏపీఈఆర్సీ చైర్మన్ సి.వి.నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో భూగర్భ విద్యుత్‌కేబుళ్ల సాంకేతిక పరీక్ష సోమవారం నిర్వహించారు. విద్యుత్ వీధిదీపాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి రోడ్డుకు ఇరువైపులా ఉన్న స్తంభాలను, తీగలను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు రామ్‌సింగ్, సంతోష్‌రావు, సుబ్బరాజు, శివప్రసాద్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.